రామచంద్ర గుహా

# గాంధీ అనంతర భారతదేశం

*ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామ్య చరిత్ర*

తెలుగు సేత : కాకాని చక్రపాణి

ఎమెస్కో

# విషయసూచిక


భూమిక : అసహజదేశం / జాతి *xxi*

**మొదటిభాగం – శకలాల సంచయనం**

1. స్వాతంత్ర్యం – పితృవధ 3
2. విభజన తార్కికత 26
3. పళ్ల బుట్ట 36
4. లోయ రక్తసిక్తం, సుందరం 62
5. కాందిశీకులు – గణతంత్ర రాజ్యం 87
6. భారతదేశం – భావాలు 107

**రెండవ భాగం – నెహ్రూ భారతదేశం**

7. చరిత్రలోనే పెద్దపాచికలాట 131
8. ఇంటా బయటా 156
9. పటపునర్లేఖనం 187
10. ప్రకృతిపై విజయం 209
11. చట్టం – ప్రవక్తలు 236
12. కాశ్మీరు పదిలం 253
13. గిరిజన సంకటం 272

**మూడవ భాగం – కేంద్రానికి కుదుపు**

14. దక్షిణపు సవాలు 293
15. పరాజయానుభవం 313
16. శాంతి 352
17. అల్పసంఖ్యాకుల క్షేమంపై దృష్టి 376

**నాల్గవభాగం – జనరంజక విధానాల పెంపు**

18. యుద్ధం, ఉత్తరాధికారం 401
19. వామపక్షోన్ముఖత 432
20. విజయామృతం 463

| | | |
|---|---|---|
| 21. | ప్రత్యర్థులు | 485 |
| 22. | మాతృమూర్తి జీవనశరత్తు | 512 |
| 23. | కాంగ్రెసు లేని జీవనం | 543 |
| 24. | గతి తప్పిన ప్రజాస్వామ్యం | 568 |
| 25. | ఈ పుత్రుడు కూడా పైకి వచ్చాడు | 598 |

**ఐదవ భాగం – సంఘటనల చరిత్ర**

| | | |
|---|---|---|
| 26. | హక్కులు | 629 |
| 27. | కలహాలు, దొమ్మీలు | 658 |
| 28. | పాలకులు | 686 |
| 29. | సంపద | 719 |
| 30. | ప్రజల వేడుకలు | 748 |

**ఉపసంహారం : భారతదేశం ఎందుకు పరిశిష్టమై (బతికి) ఉంది?** 773

| | |
|---|---|
| కృతజ్ఞతలు | 803 |
| అధో జ్ఞాపికలు | 806 |

# భూమిక

## అసహజ దేశం/జాతి

### I

ఎంతోమంది ఉన్నారు, వైవిధ్యం సంతరించుకుని ఉన్నారు, భారత ప్రజలు విభాజితమై ఉన్నారు. అలా ఎప్పటినుండో ఉన్నట్టుకనిపిస్తుంది. 1827 వసంతకాలంలో కవి మీర్జా అసదుల్లాఖాన్ గాలిబ్ ఢిల్లీ నుండి కలకత్తాకు పయనమయ్యాడు. ఆరునెలల తర్వాత ఆయన హిందువుల పవిత్రక్షేత్రం వారణాసికి చేరాడు. అక్కడే ఆయన 'చిరాగ్-ఇ-దాయిర్' (ఆలయ దీపాలు) రాశాడు. అందులోనివే ఈ కింది కాలరహిత పంక్తులు :

అన్నాను ఓ రాత్రి ఓ ముదుసలి యోగితో
(ఆయనకు భ్రమణమయ కాలపు రహస్యాలు తెలుసు),
'అయ్యా, మీరు చూసే ఉంటారు
మంచితనం-నమ్మకం
పాతివ్రత్యం-ప్రేమ
అన్నీ ఈ దౌర్భాగ్య భూమినుండి గతించాయని,
తండ్రీ కొడుకు ఒకళ్లగొంతు ఒకళ్లు కోసుకో సిద్ధం
అన్నదమ్ములు కలహించుకుంటున్నారు
ఐక్యత, సంఘటన వినాశమయ్యాయి
ఇన్ని దుశ్శకునాలు కనిపిస్తున్నా
ప్రళయం ముంచుకురాదేం!
అంతిమ భేరీ నినాదం విన్పించదేం?
తుది విపత్తు పగ్గాలు పట్టుకు ఆపుతున్నదెవరు?[1]

మొగలు సామ్రాజ్య పతన నేపథ్యంలో గాలిబ్ ఈ కవితను రాశాడు. ఒకప్పుడు అతని స్వీయ ప్రాంతమైన గంగా-సింధు మైదానాన్ని ఒకేరాజు పరిపాలించాడు. అదిప్పుడు చిన్న చిన్న రాజ్యాలుగా ముక్కలయింది. సైన్యాలు తలపడుతున్నాయి. అన్నదమ్ములు కలహించు కుంటున్నారు.

# 1

# స్వాతంత్ర్యం - పితృవధ

ప్రస్తుతానికీ, ఆపైన మరెంతో కాలం వరకూ, బ్రిటీషురాజ్యం (ప్రభుత్వం) అంతర్థితమవటం అసలు ఊహించలేనిది. దానికి బదులుగా స్వదేశీయ ప్రభుత్వం లేక ప్రభుత్వాలు రావటమనేది కలల్లోనే కనలేని విషయం... బొంబాయి లేక కరాచీ నుండి చివరి బ్రిటీషు సైనికుడు ఓడ ఎక్కంగానే, భారతదేశం శాత్రవ జాతి, మత శక్తుల యుద్ధభూమి అవుతుంది... గ్రేట్ బ్రిటన్ మెల్లగా, స్థిరంగా భారతదేశానికి తీసుకువచ్చిన శాంతియుతం, ప్రగతిశీలం అయిన నాగరికత ఒక్క రాత్రిలో వినాశనమవుతుంది.

జె.ఇ.వెల్డన్, కలకత్తా మాజీ బిషప్, 1915.

బ్రిటీషు ప్రభుత్వం 1900లో ఇవ్వనిరాకరించి 1920లో ఇచ్చింది 1900 లోనే ఇచ్చి ఉన్నట్లయితే, 1920లో ఇవ్వ నిరాకరించి 1940లో ఇచ్చింది 1920లోనే ఇచ్చి ఉన్నట్లయితే, 1940లో ఇవ్వ నిరాకరించి 1947లో ఇచ్చింది 1940లోనే ఇచ్చి ఉన్నట్లయితే పదిలో తొమ్మిదివంతుల దుఃఖం, విద్వేషం, హింస, జైలు శిక్షలు, ఉగ్రవాదం, కొరడా దెబ్బలు, కాల్పులు, ఖూనీలు, జాతి నరమేధాలు కూడా పరిహరింపబడేవి. అధికారపు బదిలీ మహాశాంతియుతంగా, బహుశః దేశ విభజన కూడా జరగకుండా సాధ్యపడి ఉండేది.

లియోనార్డ్ ఉల్ఫ్, 1967

## I

భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది కానీ, దేశభక్తులయిన భారతీయులు తమ 'ప్రథమ స్వాతంత్ర్య దినా'న్ని పదిహేడేళ్ల క్రితమే జరుపుకున్నారు. జనవరి 1930 మొదటివారంలో భారత జాతీయ కాంగ్రెసు 'పూర్ణ స్వరాజ్యా'నికి మద్దతుగా దేశమంతటా ప్రదర్శనలు ఇవ్వటానికి ఆ నెల చివరి ఆదివారాన్ని నిశ్చయించి తీర్మానం ఆమోదించింది.

# 3

## పళ్ల బుట్ట

> భారత సంస్థానాలు సంధుల (ఒప్పందాల) వల్ల పాలింపబడ్డాయి... అవి కనుక యూనియన్‌లో చేరక పోయినట్లయితే, సంస్థానాలు ఇవాళ ఎలాంటి పరిస్థితిలో ఉన్నాయో అలాగే ఉంటాయి.
>
> సర్ స్టాఫర్డ్ క్రిప్స్,
> బ్రిటీషు రాజకీయ వేత్త, 1942.

> త్వరలోనో, ఆ తర్వాతో మేం రాజులతో బయటపడి చెప్పాలి. మేం ఈ చిన్న రాజ్యాలనన్నీ నిర్వహించలేమని ఆచరణాత్మకంగా తెలిసీ నిర్వహించ గలమని - అభినయిస్తూ, మేం ప్రస్తుతం నిజాయితీ లేని విధంగా ప్రవర్తిస్తున్నాం.
>
> లార్డ్ వేవెల్,
> ఇండియా వైస్‌రాయ్, 1943.

### I

భారతదేశ చివరి వైస్‌రాయ్, గవర్నరు జనరలూ అయిన లార్డ్ మౌంట్ బాటెన్ అంతగా ఎవరూ బాధపడి ఉండరు - తమని చరిత్ర ఎలా చిత్రిస్తుందని. అనుభవజ్ఞుడైన ఒక విలేఖరి ఓసారి వ్యాఖ్యానించినట్లు, మౌంట్‌బాటెన్ తన 'ప్రజా సంబంధాల అధికారి'[1]గా తనే వ్యవహరించేటట్లు కన్పించేవాడు. మౌంట్‌బాటెన్ సహాయకుడు, తన యజమానిని, 'బతికున్న వాళ్లలో మహా పనికి మాలిన మనిష'ని బండగా చెప్పాడు. తనను ఐ–లైనుకు ఆరంగుళాల పైనుండి మాత్రమే షూట్ చెయ్యమని వైస్‌రాయ్ ఫోటోగ్రాఫర్లకు ఆదేశాలిచ్చేవాడు. ఎందుకంటే, మిత్రుడు, నటుడు కారీగ్రాంట్, ఆ విధంగా అయితే ముడతలు కన్పించవని ఆయనకు చెప్పాడు కనుక. ఫీల్డ్ మార్షల్ మాంటెగోమెరీ ఇండియా పర్యటించవచ్చినప్పుడు, పత్రికలవారు ఇద్దరూ కల్సిన ఫోటోలు కావాలని గోలపెడ్తే, తన కంటే మెడళ్లు (పతకాలు) అధికంగా మాంటీకి ఉండటం చూసి మౌంట్ బాటెన్ విస్మయపడిపోయాడు.[2]

# 4

## లోయ రక్తసిక్తం, సుందరం

> నాకు పర్వతాలంటే ప్రేమ, ముఖ్యంగా కాశ్మీరు పట్ల నాకున్న బంధుత్వం నన్ను వాటివైపుకు ఆకర్షించింది. అక్కడ నేను ఇవాల్టి శక్తినీ, అందాన్నే కాదు, గతించిన యుగాల స్మరణీకృత సౌందర్యాన్ని కూడా దృశిస్తాను ... నేను భారతదేశాన్ని గురించి తలచుకున్నప్పుడు, నాకెన్నో గుర్తుకువస్తాయి ... ముఖ్యంగా మంచు తొడుక్కున్న హిమాలయాలు. లేక వసంతకాలంలో, కొత్త పూలతో నిండిన కాశ్మీరు పర్వతలోయ ఏదో గుర్తుకువస్తుంది. అక్కడ కలకల నిక్వాణంతో ప్రవహించిపోయే సెలయేరు స్మరణకొస్తుంది.
>
> జవహర్‌లాల్ నెహ్రూ, 1946.

### I

ఇండియన్ యూనియన్‌లో చేరిన స్వదేశీ సంస్థానాలు 500కు పైగా ఉన్నాయి. వీటిల్లో చాలా ముఖ్యమయింది జమ్మూ–కాశ్మీరు సంస్థానం. మొత్తం 84,471 చదరపు మైళ్ల వైశాల్యమున్న ఈ సంస్థానం హైదరాబాదు కంటే కూడా పెద్దది. అయితే, అక్కడ నలభై లక్షలకంటే కొద్దిగా ఎక్కువగా ఉండే జనాభా పల్చగా వ్యాపించి ఉంటుంది. అక్కడ ఎంతో సాంస్కృతిక వైవిధ్యం ఉంది. అక్కడ ఐదు ముఖ్య ప్రాంతాలున్నాయి. పంజాబును ఆనుకుని ఉన్న జమ్మూ ప్రాంతం కొండలు, మిట్టలు, వ్యవసాయ యోగ్యమయిన విశాల భూభాగంతో దర్శనమిస్తుంది. విభజనకు ముందు మహమ్మదీయులు కొద్దిగా సంఖ్యాధిక్యం (53 శాతం) లో ఉండేవారు. అయితే, భయంతో జనం వలసలు ప్రారంభించటంతో జమ్మూలో హిందూ ప్రాబల్యం కలిగింది. అందుకు భిన్నంగా, జమ్మూకు ఉత్తరంగా ఉన్న కాశ్మీరు లోయలో చెప్పుకోదగినంత మహమ్మదీయ సంఖ్యాధిక్యం ఉంది. ఈలోయ భారతదేశంలోని సుందరభాగాల్లో ఒకటని అందరూ అంగీకరిస్తారు. అందులో సరస్సులు, కొండవాలులు ఢిల్లీ, పంజాబుల నుండి ఎండాకాలంలో వచ్చే డబ్బున్న పర్యాటకులకు ఆహ్లాదం కలిగిస్తుంటాయి. పట్టు, ఊలు, దారువు, ఇత్తడితో చక్కటి అందమైన వస్తువులను, కళాకృతులను మల్చే సున్నితమైన పనివాళ్లకు కూడా అది